
మహ్మద్‌నగర్‌లో ఓటు హక్కును వినియోగించుకున్న ఒకే కుటుంబానికి చెందిన ముస్లిములు


అచ్చంపేటలో కూర్చున్న వృద్ధులు


పిట్లంలో పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే హన్మంత్ షిండే

# ఉత్సాహంగా ఓటింగ్

- ఓటు హక్కును వినియోగించుకున్న ప్రజలు
- ఉదయం నుంచి బారులు తీరిన ఓటర్లు
- దివ్యాంగులు, వృద్ధులకు ప్రత్యేక ఏర్పాట్లు
- ఓటింగ్ సరళిని పరిశీలించిన అభ్యర్థులు
- కేంద్రాలను తనిఖీ చేసిన ఎన్నికల అధికారులు
- గట్టి బందోబస్తు నిర్వహించిన పోలీసులు


నిజాంసాగర్‌లో మొదటిసారి ఓటు హక్కును వినియోగించుకున్న యువకుల ఆనందం


వడ్లంలో ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు

నిజాంసాగర్/ పిట్లం/ మద్నూర్/ డోంగ్లీ/ పెద్ద కొడప్‌గల్/ బిచ్కుంద, నవంబర్ 30: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గురువారంనియోజకవర్గ వ్యాప్తంగా ఓటర్లు తమ ఓటు హక్కును ఉత్సాహంగా వినియోగించుకున్నారు. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన పోలింగ్ క్రమంగా వేగం పుంజుకున్నది. పలు పోలింగ్ కేంద్రాల వద్ద మహిళలు, పురుషులు బారులు తీరారు. దివ్యాంగుల కోసం వీల్‌చైర్లను ఏర్పాటు చేయగా.. అంగన్‌వాడీ కార్యకర్తలు వారిని ఓటు వేసేందుకు తీసుకెళ్లారు. ఆశ కార్యకర్తలు సెంటర్ల వద్ద వైద్య సేవలను అందించారు. నిజాంసాగర్, మహ్మద్‌నగర్ మండలాల్లో సీఐ మురళి, ఎస్సై రాజశేఖర్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. అచ్చంపేట గ్రామ పోలింగ్ కేంద్రంలో ఈవీఎం సరిగా పనిచేయకపోవడంతో ఓటింగ్ ఆలస్యం అయ్యింది. పోలింగ్ సమయం ముగిసే సాయంత్రం ఐదు గంటల వరకు కూడా కొన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు బారులు తీరి కనిపించారు.

**ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే, ఎంపీ, జడ్పీ చైర్‌పర్సన్..**

ఎమ్మెల్యే అభ్యర్థి షిండే తన ఓటు హక్కును స్వగ్రామం జుక్కల్ మండలంలోని డోన్‌గావ్‌లో తల్లి నాగమ్మ, భార్య శోభావతి, కుమారులు దీపక్ షిండే, హరీశ్‌షిండే, ప్రభాత్ షిండేలతో కలిసి వినియోగించుకున్నారు. మహ్మద్‌నగర్‌లో జడ్పీ చైర్‌పర్సన్ శోభ, జడ్పీ మాజీ చైర్మన్ రాజు తమ పిల్లలతో కలిసి వచ్చి ఓటు వేశారు. జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ పెద్దకొడప్‌గల్ మండలంలోని సిర్పూర్ గ్రామంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రానికి కుటుంబ సమేతంగా వచ్చి ఓటు వేశారు. నిజాంసాగర్ మండలంలోని గోర్గల్‌లో ఎంపీపీ పట్లోళ్ల జ్యోతీ దుర్గారెడ్డి దంపతులు ఓటు హక్కు వినియోగించుకున్నారు.

***ఉత్సాహంగా పాల్గొన్న కొత్త ఓటర్లు..***

18 ఏండ్లు నిండిన చాలా మందికి ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేసే అవకాశం వచ్చింది. దీంతో ఇతర ప్రాంతాల్లో ఉన్న వారు సైతం స్వస్థలాలకు చేరుకొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. హైదరాబాద్, నిజామాబాద్ తదితర ప్రాంతాల్లో ఉన్న వారు ఓటు వేసేందుకు స్వగ్రామాలకు వచ్చారు. మొదటిసారి ఓటు వేసిన ఆనందం వారిలో కనిపించింది.


నిజాంసాగర్‌లో..


బిచ్కుందలో పోలింగ్ సరళిని ఫొటో తీస్తున్న ఎమ్మెల్యే షిండే


ఓటు వేసి వస్తున్న వృద్ధురాలు


వృద్ధురాలిని వీల్‌చైర్‌లో తరలిస్తున్న వలంటీర్


ఓటు హక్కును వినియోగించుకుంటున్న మాజీ ఎమ్మెల్యే గంగారాం


పెద్దదేవాడలో ఓటు వేసేందుకు వచ్చిన ఓటర్లు


నిజాంసాగర్‌లో రూరల్ సీఐ మురళి ఆధ్వర్యంలో బందోబస్తు


పిట్లంలో వివరాలు తెలుసుకుంటున్న అడిషనల్ కలెక్టర్ మను చౌదరి


మహ్మద్‌నగర్‌లో ఓటు వేసుందుకు బారులు తీరిన మహిళలు



మేనూర్‌లో సెల్ఫీ పాయింట్ వద్ద యువతి


మాగి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అబ్జర్వర్

## పోలింగ్ కేంద్రాల తనిఖీ

నిజాంసాగర్, నవంబర్ 30: నిజాంసాగర్ మండలంలోని మాగి, సుల్తాన్‌నగర్ గ్రామాల్లో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను ఎన్నికల అబ్జర్వర్ మను చౌదరి గురువారం తనిఖీ చేశారు ఓటింగ్ సరళిని పరిశీలించిన ఆయన.. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లతో మాట్లాడారు. వసతులు సరిగా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండలంలో పోలింగ్ శాతం వివరాలను తహసీల్దార్ భిక్షపతిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట గిర్దావర్ అంజయ్య ఉన్నారు.

## పోలింగ్ సరళిని పరిశీలించిన షిండే

నిజాంసాగర్, నవంబర్30: జుక్కల్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి హన్మంత్‌షిండే నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పర్యటించారు. ఆయా మండలాల్లో ఓటింగ్ సరళిని అక్కడి నాయకులను అడిగి తెలుసుకున్నారు. తమదే విజయం అంటూ నాయకులకు గెలుపు సంకేతం చూపారు. గోర్గల్‌లో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు దుర్గారెడ్డితో మాట్లాడారు.


నిజాంసాగర్‌లో నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే